APTEL/ RNI /2025/65981

POLITICAL NEWS 9 (PN9TV)

NVR tv
ప్రతి మాట జనం కోసం
NAMA BORADCASTING PVT. LTD.

# పొలిటికల్ పవర్

POLITICAL POWER

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

Voice of A.P. & Telangana BHARAT TELUGU TV

సంపుటి : 4 సంచిక : 220 | శుక్రవారం, 13-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

# మరణ విహంగం

## పైలట్లు సహా విమానంలోని 240 మంది దుర్మరణం

- గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం 290 మంది దుర్మరణం
- మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ
- టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కూలిన ఎయిరిండియా విమానం.. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఘటన
- లండన్‌కు వెళ్తున్న క్రమంలో ఘోర ప్రమాదం
- మృత్యుంజయులుగా బయటపడింది ఇద్దరే
- జనావాసాలపైకి దూసుకుపోయిన విమానం
- మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడ్డ బోయింగ్-787
- హాస్టల్‌లోని 50 మంది మెడికల్ విద్యార్థుల మృతి!
- గుర్తుపట్టలేని విధంగా కాలిపోయిన మృతదేహాలు
- మృతుల గుర్తింపునకు కొనసాగుతున్న డీఎన్‌ఏ సేకరణ
- అహ్మదాబాద్‌కు రామ్మోహన్‌నాయుడు, అమిత్‌షా

**మధ్యాహ్నం ఒకటిన్నర! అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లేందుకు సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి బోయింగ్ 787 గాల్లోకి లేచింది! కేవలం 59 సెకన్లలోనే ఎలా పైకి లేచిందో అలాగే కిందకు కూలిపోయింది! చుట్టుపక్కల జనావాసాల్లోకి దూసుకుపోయింది! విమానం అప్పుడే బయలు దేరడంతో ట్యాంకు నిండా ఇంధనమే! అది కూడా.. ఏకంగా 1.25 లక్షల లీటర్లు! దాంతో, భారీ విస్ఫోటం. పెద్దఎత్తున మంటలు! కరి మబ్బులు నేలకు దిగాయా అన్నట్లు చుట్టూ దట్టంగా కమ్మేసిన పొగ! ఈ ఘోర ప్రమాదంలో విమానంలోని 240 మంది మరణించారు! వారిలో అత్యధికుల మృతదేహాలు గుర్తు కూడా పట్టలేనంత దారుణంగా కాలిపోయాయి! కొందరికి తల, మరికొందరికి కాళ్లు, చేతులు తెగి రోడ్డుపైన పడ్డాయి! ఈ ఘోరం కారణంగానే మరో దారుణమైన విషాదమూ చోటుచేసుకుంది! కూలుతూనే జనావాసాల్లో దిగిన విమానం అక్కడి మెడికల్ కాలేజీ హాస్టల్లోకి దూసుకెళ్లింది! మధ్యాహ్న భోజన విరామం కావడంతో అప్పుడే అక్కడ మెడికోలు, డాక్టర్లు, సిబ్బంది భోజనాలు చేస్తున్నారు! పేలిన విమానం, దాని శకలాలు హాస్టల్లోకి చొచ్చుకురావడంతో వారిలో దాదాపు 50 మంది వరకూ దుర్మరణం చెందారని దైనిక్ భాస్కర్ గుజరాతీ ఎడిషన్ దివ్య భాస్కర్ పేర్కొంది! ప్రమాదంలో పెద్దఎత్తున స్థానికులు గాయపడ్డారని తెలిపింది! ఇంతటి ఘోర ప్రమాదం నుంచి ఇద్దరు మృత్యుంజయులుగా బయటపడడం నిజంగా అద్భుతమే! ప్రమాదం ఎందుకు.. ఎలా జరిగిందన్నది నిపుణులకూ అంతుచిక్కడం లేదు! ఇంజన్లు విఫలం కావడమే ప్రమాదానికి కారణమని చెబుతున్నా.. దానిపైనా భిన్నాభిప్రాయాలే!!**



**అహ్మదాబాద్, జూన్12, పొలిటికల్ పవర్ న్యూస్ :** గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌లోని గాట్విక్‌కు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం(ఏఐ-171) కూలిపోయిన ఘటనలో 290మంది దుర్మరణంపాలయ్యారు. టేకాఫ్ సమయంలో సీటు బెల్టులు పెట్టుకున్న ప్రయాణికుల మృతదేహాలు.. భారీ ప్రమాదంతో కాలిపోయి, చెల్లా చెదురుగా మృతదేహాలు పడిపోయాయి. కాలిపోయి, బిగుసుకుపోయిన స్థితిలో రోడ్డుపై మృతదేహాలు కనిపించాయి. కొందరి శరీరాలు పూర్తిగా అగ్నికి ఆహుతవ్వగా.. తల, కాళ్లు, చేతులు విడిపోయి కనిపించాయి. కడపటి వార్తలందేసరికి 50మృతదేహాలు మాత్రమే లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. మిగతా వారి మృతదేహాలు పూర్తిగా కాలిపోయే ప్రమాదమున్నందున.. సంఘటనా స్థలి వద్ద నమూనాల సేకరణ జరిగే నిమిత్తం సైన్యంతో పహారా ఏర్పాటు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు, 10 మంది విమాన సిబ్బంది ఉన్నారు. వారిలో భారత సంతతికి చెందిన బ్రిటిష్ పౌరుడు రమేశ్ విశ్వాసకుమార్, మరో ప్రయాణికుడు మినహా.. మిగతా వారంతా చనిపోయారు. మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. విమానం టేకాఫ్ అయిన 59 సెకన్లలోనే ప్రమాదం చోటుచేసుకున్నట్లు విమానాశ్రయంలోని సీసీటీవీ ఫుటేజీ స్పష్టం చేస్తోంది. అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్, కేంద్ర విమానయాన వర్గాల కథనం ప్రకారం.. ఎయిరిండియా విమానం అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1.38కి టేకాఫ్ అయ్యింది. సెకన్ల వ్యవధిలోనే.. విమానం 825 అడుగులకు ఎగిరాక.. పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్ 'మేడే కాల్(సహాయాన్ని కోరడం)' ఇచ్చారు.

దీంతో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) సిబ్బంది స్పందించేలోగా విమానం 625అడుగుల ఎత్తుకు పడిపోయింది. అప్పటి నుంచి పైలట్ల ద్వారా సంకేతాలు కట్ అయ్యాయి. టేకాఫ్ అయిన 59వ సెకనుకు.. విమానం ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలోని జనావాసాలపై కుప్పకూలిపోయింది. ఓ వైద్య కళాశాల హాస్టల్ భవనంపై పడింది. భవనానికి ముందువైపు విమానం తోకభాగం, వెనకవైపు తలభాగం ఉండడాన్ని బట్టి, ప్రమాద తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అంతకు ముందు విమానం ఓ చెట్టును ఢీకొన్నట్లు అధికారులు చెబుతున్నారు. "పెద్ద ఎత్తున వ్యాపించిన మంటల కారణంగా ఎవరినీ రక్షించలేకపోయాం" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. చూస్తుండగానే.. ఆ ప్రాంతంలో మంటలు వ్యాపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దట్టమైన పొగ ఐదారు కిలోమీటర్ల దూరం వరకు కనిపించిందని పేర్కొన్నారు. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్‌కు ఇంధన సామర్థ్యం ఎక్కువ(1.25 లక్షల లీటర్లు)గా ఉంటుంది. ఫుల్ ట్యాంక్ కారణంగా భారీ పేలుడు సంభవించడమే కాకుండా.. మంటలు వేగంగా వ్యాపించాయి. రంగంలోకి దిగిన ఫైరింజన్లు గంటపాటు శ్రమించి, మంటలను ఆర్పివేసినా.. భారీ ప్రాణనష్టం చోటుచేసుకుంది. దుర్ఘటన జరిగిన సమయంలో ఆ విమానంలో 230 మంది ప్రయాణికులు, 10 మంది విమాన సిబ్బంది, పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్, కోపైలట్/ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్ ఉన్నారు. 169 మంది భారతీయులు, 53మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ పాస్‌పోర్టు హోల్డర్లు, ఒక కెనెడియన్ ఉన్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. మెడికల్ కాలేజీ విద్యార్థులకు సరిగ్గా 1-2గంటల మధ్య మధ్యాహ్న భోజన సమయం కావడంతో.. మెడికోలు హాస్టల్ పైఅంతస్తులోని మెస్‌లో భోజనం చేస్తున్నారు. అదే సమయంలో విమానం పడడంతో 50 మంది మృతిచెందినట్లు దైనిక్ భాస్కర్ గుజరాతీఎడిషన్ 'దివ్య భాస్కర్' పేర్కొంది. పదుల సంఖ్యలో గాయపడినట్లు రిపోర్ట్ చేసింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అహ్మదాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ముందు జాగ్రత్త చర్యగా వడోదరలోని సయాజీ ఆస్పత్రి నుంచి 137 యూనిట్ల రక్త నిల్వలను తెప్పించినట్లు అధికారులు తెలిపారు. అయితే, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. సహాయక చర్యల కోసం ఆరు ఎన్‌డీఆర్‌ఎఫ, రెండు బీఎసఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని చెప్పారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.



**ఏఏఐబీ, డీజీసీఏ దర్యాప్తు**

విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(ఏఏఐబీ) రంగంలోకి దిగిందని పౌర విమానయాన శాఖ వెల్లడించింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు సంఘటనాస్థలికి చేరుకుని, పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై సమీక్ష నిర్వహించారు. అటు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) కూడా ప్రమాదంపై దర్యాప్తును ప్రారంభించింది. ప్రమాదానికి కారణాలింకా తెలియరాలేదని పేర్కొంది. కెప్టెన్ సుమిత్ సభర్వాల్‌కు 8,200గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల మేర విమానాలను నడిపిన అనుభవం ఉందని వివరించింది. అహ్మదాబాద్ విమానాశ్రయంలోని రన్‌వే 23 నుంచి విమానం గాల్లోకి ఎగిరిన కొద్దిసేపట్లోనే విమానం కూలిపోయినట్లు వివరించింది. పైలట్ 'మేడే కాల్' ఇచ్చిన కాసేపటికే.. ఏటీసీ సిబ్బంది మార్గదర్శనం చేస్తుండగా సిగ్నల్స్ తెగిపోయాయని వెల్లడించింది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నంబర్ 1800-5691444నుఏర్పాటు చేసినట్లు తెలిపింది. ప్రమాదం జరిగిన తర్వాత విమానాశ్రయంలో సేవలను నిలిపివేశామని, సాయంత్రం 4 గంటల సమయంలో పునరుద్ధరించినట్లు వెల్లడించింది. పౌరవిమానయాన సంస్థ ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ప్రయాణికుల కుటుంబ సభ్యులు 011-24610843, 9650391589, 9978405304, 070-23251900, 9974111327లకు ఫోన్ చేసి, వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొంది.

దర్యాప్తునకు సహకరిస్తాం: అమెరికా

విమాన ప్రమాదంపై దర్యాప్తునకు భారత అధికారులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్(ఎఫఏఏ) తెలిపింది. నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీబోర్డు బృందాలు దర్యాప్తునకు సహకరిస్తాయని పేర్కొంది.

## కాబోయే డాక్టర్లు..

# కల చెదిరి..

- హాస్టల్ మెస్‌పై విమానం కూలడంతో
- పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థుల మృతి!
- భోజనం చేస్తూనే కన్నుమూసిన కొందరు మరికొందరికి తీవ్ర గాయాలు
- భవనంలో ఎటు చూసినా విధ్వంసమే
- 50 మంది వైద్య విద్యార్థులు మరణించినట్టు
- పేర్కొన్న దైనిక్ భాస్కర్ వార్తా సంస్థ

2






**అహ్మదాబాద్, జూన్12, పొలిటికల్ పవర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం అహ్మదాబాద్ పర్యటనకు వెళ్లనున్నారు. విమాన ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించనున్నారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకోనున్నారు. ఇప్పటికే హోంమంత్రి అమిత్ షా , పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్‌లో ఉన్నారు. దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణీకులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. 11 మంది చిన్నారులు, ఇద్దరు శిశువులు ఉన్నారు.

**ప్రధాని మోదీ వెంట కేంద్ర, రాష్ట్ర మంత్రులు..**

ప్రధాని మోదీ అహ్మదాబాద్ పర్యటనలో ఆయన వెంట కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌లు ఉండనున్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో సమన్వయం చేయడంతో సహాయక చర్యల వేగంగా జరుగుతున్నాయి. కాగా ప్రధాని పర్యటన నేపథ్యంలో ఘటనా ప్రాంతం వద్ద గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. కాగా కుప్పకూలిన విమానం ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 ఫ్లైట్‌గా గుర్తించారు. ఈ విమానం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరింది. టేక్ ఆఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే విమానం కుప్పకూలడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## 9 నెలల్లోనే జనాభా లెక్కలు రెడీ

**న్యూఢిల్లీ, జూన్ 12, పొలిటికల్ పవర్ న్యూస్ :** జనాభా లెక్కల ప్రక్రియ 2027 మార్చి 1న మొదలవుతుందని కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. అధునాతన టెక్నాలజీ సాయంతో డిసెంబరుకల్లా కొత్త లెక్కలు అందుబాటులోకి వచ్చేస్తాయని కేంద్రం ధీమా వ్యక్తం చేస్తోంది. గత ప్రక్రియల కంటే నవీన రీతిలో జరగబోతోందని.. డేటా సేకరణకు మొబైల్ యాప్స్, రియల్‌టైం ప్రాసెసింగ్‌కు నిఘా వ్యవస్థలను వినియోగించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. జనాభా లెక్కలు మొదలైన తేదీ నుంచి జాతీయ, రాష్ట్ర, జిల్లా, తాలూకా/మండల స్థాయుల్లో లింగాలవారీ జనగణన వివరాల ప్రచురణకు 9 నెలల సమయం తీసుకునే అవకాశముందని తెలిపాయి. 2011లో చేపట్టిన జనగణనలో సదరు వివరాలు ప్రచురించేందుకు రెండేళ్లకు పైనే పట్టిందని పేర్కొన్నాయి.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలి

**- ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలి**

**- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**(పొలిటికల్ పవవర) సంగారెడ్డి,జూన్ 12:** ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు..

ఈరోజు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది..

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని అన్నారు.. నర్సరీ నుండే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్నాయని అన్నారు.. నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలను నడుపుతూ ఇష్టానుసారంగా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ యాజమాన్యాలు కోట్లకు పడగలేత్తున్నారని అన్నారు.. సరైన గ్రౌండ్ లేకుండా, ఇరికిరుకు గదుల్లో సరిపోను మూత్రశాలలు లేకుండా అర్హులైన టీచర్స్ లేకుండా నడుపుతున్నారు.. విద్యాధికారుల పర్యవేక్షణ ఉండడం లేదు.. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది..



విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలి

కానీ ఏ విద్యాసంస్థల్లోనూ అమలు కావడం లేదు.. ఒకరిద్దరికి ఫీజు కన్సీజన్ ఇస్తున్నామని చెప్పి విద్యాసంస్థల యాజమాన్యాలు తప్పించుకంటున్నాయని అన్నారు.. విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వం నుండి అన్ని రాయితీలు పొందుతున్నాయని అన్నారు. కానీ చట్టాలను జీవోలను నిబంధనలను అమలు చేయడం లేదు అని అన్నారు. చేయకుండా పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది.. అధిక ఫీజుల దోపిడి పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని విద్యాసంస్థల ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.. జూన్ 14,15 తేదీల్లో సంగారెడ్డిలో జరిగే సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని అన్నారు.. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ జిల్లా నాయకులు జయకుమార్ రజనీకాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# కాబోయే డాక్టర్లు..
# కల చెదిరి..



**- హాస్టల్ మెస్‌పై విమానం కూలడంతో**

**- పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థుల మృతి!**

**- భోజనం చేస్తూనే కన్నుమూసిన కొందరు మరికొందరికి తీవ్ర గాయాలు**

**- భవనంలో ఎటు చూసినా విధ్వంసమే**

**- 50 మంది వైద్య విద్యార్థులు మరణించినట్టు**

**- పేర్కొన్న దైనిక్ భాస్కర్ వార్తా సంస్థ**

**అహ్మదాబాద్, జూన్ 12, పొలిటికల్ పవర్ న్యూస్:** వారంతా కాబోయే వైద్యులు.. ప్రమాదంలో ఉన్నవారికి ప్రాణం పోసి కాపాడేవారు.. సరదాగా మాట్లాడుకుంటూ మధ్యాహ్న భోజనం చేస్తున్నారు.. ఉన్నట్టుండి ఆ భవనంపై విమానం కుప్పకూలడంతో వారు కన్న కలలు చెదిరిపోయాయి. భోజనం చేస్తున్న కొందరు వైద్య విద్యార్థులు అలాగే ప్రాణాలు కోల్పోగా.. శిథిలాలు మీద పడి చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. మిగతా వారంతా కంచాల్లో ఆహారాన్ని ఎలా ఉన్నది అలా వదిలేసి భయంతో పరుగులు పెట్టారు. అహ్మదాబాద్‌లోని బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంపై ఎయిరిండియా విమానం కూలిపోయినప్పటి హృదయ విదారక దృశ్యమిది. ప్రమాదం జరిగిన సమయంలో నాలుగో అంతస్తులోని మెస్‌లో 60మందికి పైగా వైద్య విద్యార్థులు, పీజీ చేస్తున్న రెసిడెంట్ వైద్యులు భోజనం చేస్తున్నారని అంచనా. వీరిలో చాలా మంది ఆచూకీ తెలియలేదు. శిథిలాలను తొలగిస్తూ మృతదేహాలను వెలికి తీస్తున్నారు. ఇప్పటివరకు ఐదు మృతదేహాలను గుర్తించారు. కొందరు క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. "చాలా మంది వైద్య విద్యార్థులు, పీజీ వైద్యుల ఆచూకీ లభించడం లేదు. కొందరి మృతదేహాలను మాత్రం గుర్తించారు. ఇక్కడి పరిస్థితిని చూస్తుంటే 50 మంది వరకు మరణించి ఉంటారు.." అని బీజే వైద్య కళాశాలకు చెందిన వైద్యుడు కెవ్లిన్ నిర్వాన్ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో 50 మంది వైద్య విద్యార్థులు మృతిచెందినట్టుగా దైనిక్ భాస్కర్ వార్తా సంస్థ తమ వెబ్ సైట్‌లో పేర్కొంది.

**కిందకు దూకేసిన కొందరు..**

ఇక ఇదే భవనంలోని మిగతా అంతస్తుల్లో రెసిడెంట్ వైద్యులు కుటుంబాలతో నివసిస్తున్నారు. విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో రెండు, మూడో అంతస్తుల్లోని కొంత భాగం కూడా ధ్వంసమైంది. దీనితో ఆయా కుటుంబాల వారు కూడా మరణించి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కొందరు రెండు, మూడో అంతస్తుల నుంచి కిందికి దూకేసినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. "నేను, నా జూనియర్ డాక్టర్ గాయపడ్డాం. మరో 30-40 మందికి తీవ్రగాయాలయ్యాయి. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు చెబుతున్నారు" అని డాక్టర్ శ్యామ్ గోవింద్ తెలిపారు. ఇక తన కుమారుడు లంచ్ బ్రేక్ కోసమని క్యాంటీన్‌కు వెళ్లాడని, ప్రమాదం జరగడంతో రెండో అంతస్తు నుంచి కిందికి దూకేశాడని ఓ వైద్య విద్యార్థి తల్లి రమీలా వెల్లడించారు.



**ఎటు చూసినా విధ్వంసమే**

విమానం కుప్పకూలడం, భారీగా మంటలు చెలరేగడంతో.. హాస్టల్ భవనంలో మెస్ సహా చాలా భాగం తీవ్రంగా ధ్వంసమైంది. దీనికి సంబంధించి వైద్య విద్యార్థులు, సహాయక చర్యల్లో పాల్గొన్న స్థానికులు తీసిన వీడియోలు, ఫొటోలు వైరల్‌గా మారాయి. అందులో ఎటు చూసినా కూలిపోయి, చెల్లాచెదురుగా పడిన భవన పైకప్పు, గోడల శిథిలాలు, విమానం భాగాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు కనిపిస్తున్నాయి. విమానం తోక భాగం కొంత ఆ భవనం నాలుగో అంతస్తులోకి చొచ్చుకెళ్లి, పైనుంచి వేలాడుతూ కనిపిస్తోంది. మెస్‌లోని కొన్ని టేబుళ్లపై కంచాలు, వాటిలో మిగిలి ఉన్న ఆహారం దుర్ఘటనతో నెలకొన్న విషాదానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. కాగా, భారత వైద్య రంగంలో ఇదొక దారుణ విషాదమని, భవిష్యత్తు వైద్యులను కోల్పోవడం బాధాకరమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి ధ్రువ్ చౌహాన్ పేర్కొన్నారు.

# మహిళలకు కోటా రెడీ

**- 2029 ఎన్నికల్లో 33శాతం సీట్లు.. లోక్‌సభ, అసెంబ్లీల్లో అమలుకు కేంద్రం ప్రణాళిక**

**- కొత్త జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన**

**- ఆ ప్రక్రియలోనే అతివలకు రిజర్వేషన్ ఇచ్చేందుకు సన్నద్ధం**



**న్యూఢిల్లీ, జూన్ 12, పొలిటికల్ పవర్ న్యూస్:** దేశమంతా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్‌ను 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి అమల్లోకి తెచ్చే ప్రణాళికను కేంద్రం సిద్ధం చేస్తోంది. 2023లోనే చేపట్టిన 128వ రాజ్యాం గ సవరణ ప్రకారం.. వనితలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో 33శాతం సీట్లను ఖరారు చేయనుందని ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఓ కథనం ప్రచురితమైంది. 2027లో చేపట్టనున్న జనగణన ఆధారంగా దేశవ్యాప్తంగా లోక్‌సభ, శాసనసభల నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని అందులో పేర్కొన్నారు. ఆ ప్రక్రియలో భాగంగానే 'నారీశక్తి వందన్ అధినియమ్' పేరిట మహిళలకు 33శాతంకోటా కల్పిస్తారని వెల్లడించారు. నియోజకవర్గాల పునర్విభజన అంటే లోక్‌సభ/అసెంబ్లీ స్థానాల సరిహద్దులను తిరిగి ఖరారుచేయడం.. వాటిలో సీట్ల సంఖ్యను నిర్ణయించడం. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాలను కూడా నిర్ధారిస్తారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లోకి వచ్చాక జరిగే తొలి జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని చట్టంలో పేర్కొన్నారు. జనగణన తర్వాత ఈ పునర్విభజన ప్రక్రియ చేపట్టాలంటే పార్లమెంటు జనగణన చట్టాన్ని ఆమోదించాల్సి ఉంటుంది. జనగణన పూర్తిచేసిన ప్రతిసారీ నియోజకవర్గాలను పునర్విభజించడం తప్పనిసరని రాజ్యాంగంలోని 82వ అధికరణ పేర్కొంటోంది. కాగా.. ప్రస్తుతం నియోజకవర్గాల పునర్విభజన రాజకీయ వివాదంగా మారింది. 1971లో దేశ జనాభాలో దక్షిణ రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉండేది. 2023నాటికి అది 19.7 శాతానికి తగ్గిందని.. దీంతో పార్లమెంటులో తమ సీట్ల సంఖ్య తగ్గుతుందని.. అందుచేత మరో 25ఏళ్ల వరకు నియోజకవర్గాల పునర్విభజన ఉండదంటూ చట్టం చేయాలని తమిళనాడులో పాలకపార్టీ డిమాండ్ చేస్తోంది. అయితే దక్షిణ రాష్ట్రాలు ఒక్క సీటు కూడా కోల్పోవని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా స్పష్టంచేశారు.

# "వైఎస్ఆర్ కాంగ్రెస్ శ్రేణి నిజానికి కాంగ్రెస్‌దే : షర్మిల"



**(పొలిటికల్ పవర్ కడప జిల్లా బ్యూరో ప్రతాపరెడ్డి)** 2025 జూన్ 12న కడప ఐఎంఏ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ శ్రేణి అసలు కాంగ్రెస్ నుంచే వచ్చిందని, ఇప్పుడు వారిని తిరిగి పార్టీలోకి తీసుకురావాల్సిన సమయం వచ్చిందన్నారు. పార్టీ పునరుద్ధరణకు ప్రాథమిక స్థాయిలో బలోపేతం చేయాలని, ప్రతి నియోజకవర్గంలో నెలకు 7 కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇకపై ప్రతి రెండు నెలలకు కడపను సందర్శిస్తానని తెలిపారు. ఈ సమావేశం జిల్లా కాంగ్రెస్ శ్రేణిలో కొత్త ఉత్సాహం నింపిందని, రాష్ట్రంలో పార్టీ పునరుద్ధరణకు ఇది పునాది రాయిగా మారిందని పేర్కొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో మునిసిపాల్ ఇంజనీరింగ్ హౌసింగ్ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం



**( పొలిటికల్ పవర్ అండ్ పిఎన్ 9 టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో ):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో మున్సిపల్ ఇంజనీరింగ్ హౌసింగ్ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ,అదనపు కలెక్టర్ బీఎస్ లత . కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ మధుసూదన్, ee PR లక్ష్మణ్ రావు,మున్సిపల్ కమిషనర్ స్పందన ,డి ఈ లు మిలింద్, నాగేశ్వర్ ,ఎమ్మార్వో రామ్మోహన్, ఏ ఈ లు, టి పివోలు తదితరులు పాల్గొన్నారు.

# వార్త విలేకర్ నాగరాజ్ న్యాయం చేయాలి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు వినతి పత్రం మా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో.**





**( పొలిటికల్ పవర్ అండ్ పిఎన్ 9 టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో ):** విలేకరి ఆత్మ హత్యకు కారకులైన వారిని శిక్షంచి బాధితునికి నాగరాజ్ న్యాయం చేయాలనీ కోరుట్ల అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించి అనంతరం కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబుకు వినతి పత్రం సమర్పించిన మా ప్రెస్ క్లబ్ కోరుట్ల. కార్యక్రమంలో మా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం. ప్రధాన కార్యదర్శి పెడిమల్ల రాజు. ఉపాధ్యక్షులు ముక్రం బేగ్. కార్యదర్శి జాకీర్ హుస్సేన్. ఎండి రఫీ. గట్ల శ్రీనివాస్. మొహమ్మద్ జమీల్. షేక్ సాదిక్ అలీ. మొహమ్మద్ సుజాయిత్. శ్రీనివాస్.సాంబారి మహేష్. తుమ్మల శేఖర్. మొదలగు వారు పాల్గొన్నారు.

# బావ స్వేచ్ఛకు భంగం జిల్లా డిపిఆర్ఓ చేతిలో బంది ?

**- పత్రికలకు ముందస్తు సమాచారం అందించని(డిపిఆర్ఓ)**

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,13:**
జిల్లా కేంద్రంలో ఆయా పత్రికలకు ఉండాల్సిన భావ స్వేచ్ఛకు విరుద్ధంగా జిల్లా పౌర సమాచార శాఖ అధికారి తిరుపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పాత్రికేయులు ఓ వర్గం పాత్రికేయులకు ఓ రకం మరో వర్గం పాత్రికేయులకు మరో రకంగా అసలు పాత్రికేయుల హక్కులకు భంగం కలిగిస్తూ జిల్లా పాలన అధికారి పర్యటనలా సమాచారం అందించని వైనం పాలన అధికారి పర్యటనల ఫోటోలు క్లిప్పులు మాత్రమే పాత్రికేయులకు అందిస్తూ బావ స్వేచ్ఛను భంగం కలిగిస్తున్న అధికారి జిల్లా పాలన అధికారితో పాటు మంత్రి పర్యటనలు కూడా కొందరికే సమాచారం ఇస్తూ మరికొందరికి సమాచారం ఇవ్వకుండా అక్రిడేషన్ జర్నలిస్టులకు మాత్రమే సమాచారం అందిస్తూ మిగతా పాత్రికేయులకు సమాచారం అందించకపోవడంతో సంపూర్ణ సమాచారం అందని వైనం జిల్లా పౌర సంబంధాల అధికారి అక్రిడేషన్ జర్నలిస్టులతో పాటు మిగతా జర్నలిస్టుల కు కూడా సమాచారం అందించాలని కోరిన జర్నలిస్టులు...

# జీతాల నిలిపివేతను తక్షణమే రద్దు చేయాలి

**- మైనారిటీలకు న్యాయం కోసం సమాజ్‌వాది పార్టీ**
**- మొహమ్మద్ ముజాహిద్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, సమాజ్‌వాది పార్టీ**

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖలో పని చేస్తున్న వేలాది మంది ఉద్యోగులు గత కొన్ని నెలలుగా వేతనాల కోసం నిరీక్షిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2025 ఏప్రిల్ నెల జీతాలు ఇప్పటికీ విడుదల కాలేదు. ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ, ఆర్థిక శాఖ ఇంకా ఎం. ఎఫ్. సి. కార్పొరేషన్. పిడి. ఖాతాలోకి విడుదల చేయకపోవడం అన్యాయం. అని సమాజ్‌వాది పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ ఇది కేవలం వేతనాల సమస్య మాత్రమే కాదు ఇది మైనారిటీలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి ప్రతిబింబం. పేద కుటుంబాల జీవితాలతో ప్రభుత్వం అటు నేతలు అటు అధికారులు ఆటలాడతారా? ముఖ్యమంత్రి గారైనా. ఆర్థిక మంత్రి గారైనా ఇప్పటికీ స్పందించకపోవడం బాధాకరం, నిర్లక్ష్యపు పరాకాష్ట అని ఆవేదన వ్యక్తం చేశారు.

సమాజ్‌వాది పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనల వెలుగులో దేశంలో సామాజిక న్యాయాన్ని సమర్థించేందుకు. ముస్లింలు. దళితులు. మరియు ఇతర అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతోంది.మైనారిటీ ఉద్యోగులను అణగదొక్కే విధానాన్ని మేము ఏ మాత్రం సహించము. ప్రభుత్వం తక్షణమే పిడి. ఖాతాలో నిధులు విడుదల చేసి జీతాలు చెల్లించకపోతే. సమాజ్‌వాది పార్టీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు .



# ఆదివాసీలపై పెరుగుతున్న అటవీ అధికారుల దౌర్జన్యాలు

**- ఇంటి దొంగలను వదిలి పెట్టారు**
**- ఆదివాసిని జైలుకు పంపారు**
**- మాట్లాడుకుందామని పిలిచి గిరిజనునుడిని రిమాండుకు పంపిన వైనం**
**- టేకు చెట్లు నరికిన ప్రొటెక్షన్ వాచర్లపై చర్యలు శూన్యం**









**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,12:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు రైతులపై అటవి శాఖ అధికారుల దౌర్జన్యాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. దుమ్ముగూడెం మండలం చిన్నబండి రేవు గ్రామ పంచాయతీ గడ్డోరుగట్ట గ్రామంలోని పోడు రైతులు సుమారు ఇరవై ఏండ్ల నుండి పర్ణశాల సౌత్ బీటు పరిధిలో పోడు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీరికి సర్వేలు జరిపి క్లెయిమ్ నంబరులు కేటాయించారు. భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వీరి క్లెయిమ్ లను నిర్ధారించి భద్రాచలం రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి పట్టాల పంపిణీ కోసం సిఫారసు కూడా చేశారు. ఐతే గత రెండు సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులు పోడు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై పోడు రైతులు గత ఏడాది తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కేసు విచారించిన హై కోర్టు యథాతథ స్థితిని (స్టేటస్ కో) పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అప్పటికే సాగులో ఉన్న పోడు రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ అటవీ శాఖ అధికారులు ఆదివాసి ప్రజలపై దౌర్జన్యాలు ఆపలేదు. హై కోర్టుకు ఎందుకు వెళ్లారంటూ వేధించడం మొదలు పెట్టారు. అంతే కాకుండా ప్రొటెక్షన్ వాచర్లు, బీటు అధికారులు కలిసి విలువైన టేకు చెట్లు నరికి ఆ నేరం పోడు రైతులపై మోపడానికి పన్నాగం పన్నారు. ఐతే ఎవరి మీద నేరం మోపాలని పథకం వేశారో వారికే రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారు. రాత్రి ఏడు గంటల సమయంలో టేకు చెట్లు నరుకుతున్నప్పుడు పోడు రైతులు గట్టిగా అరిచి కేకలు వేసి వారిని పట్టుకోవడానికి ప్రయత్నం చేశారు. కానీ అటవీ ప్రాంతం కావడం, కారు చీకటి ఉండడంతో తప్పించుకున్నారు. ఈ విషయాన్ని పోడు రైతులు దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, రేంజర్ కమలమ్మ, బీట్ అధికారులకు అప్పటికప్పుడే చరవాని ద్వారా తెలియజేయడంతో పాటు తరువాతి రోజున దుమ్ముగూడెం పోలీసు స్టేషన్లో అడవి దొంగలపై ఫిర్యాదు చేశారు. ఈ విషయం ప్రముఖ పత్రికలతో పాటు ఆన్లైన్ పత్రికల్లో ప్రచురితమై వైరల్ గా మారింది. ఇంటి దొంగలను రక్షించుకునేందుకు ఫారెస్ట్ అధికారులు ఆదివాసీ పోడు రైతులపై దౌర్జన్యానికి దిగారు. బుల్డోజర్లతో సాగు భూముల్లో ఎక్కడ పడితే అక్కడ కందకాలు తవ్వి వ్యవసాయానికి పనికిరాకుండా గిరిజనులకు జీవనాధారం లేకుండా చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన గిరిజనులను ఈడ్చి పారేశారు. ఈ క్రమంలో ఒక మహిళ చేతికి గాయమై రక్తం వచ్చినా కనికరించలేదు. మాట్లాడుకుందామని పిలిచి కాక సమ్మయ్య అనే గిరింజనున్ని బలవంతంగా భద్రాచలం కోర్టులో హాజరు పరిచి రిమాండుకు పంపారు.

**ఐటిడిఏ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ఫారెస్ట్ అధికారులు:- ముసలి సతీష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి :**
గిరిజనులు సాగులో ఉన్న భూముల్లో కందకాలు కొట్టకూడదని 2019 లో అప్పటి ప్రాజెక్ట్ అధికారి వి.పి గౌతమ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారనీ, ఇప్పటి వరకూ ఈ ఆదేశాలు పాటించిన దాఖలాలు ఎక్కడా కనపడడం లేదని ముసలి సతీష్ ఆరోపించారు. గిరిజనులు సాగులో ఉన్న భూముల్లో కందకాలు తవ్వడమే కాదు గిరిజనులను కేసుల పేరుతో కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని, పోలీసులు చోద్యం చూస్తూ ఫారెస్ట్ అధికారులకు సహకరిస్తున్నారని మండిపడ్డారు. అటవీ



అధికారులు గిరిజనులుపై దాడులు చేస్తున్నా రక్షించే వారు లేకుండా పోయారని, తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను, ఐటిడిఎ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నలుగురు ప్రొటెక్షన్ వాచర్లతో కలిసి టేకు చెట్లు నరికి ఆ నింద ఆదివాసీలపై వేయడానికి పథకం వేశారని, ఈ విషయంలో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేసినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఫారెస్ట్ ఉన్నతాధికారులు కూడా ఇంటి దొంగలకు సహకరిస్తున్నారని దుయ్యబట్టారు. ఐటిడిఎ ఆదేశాలను, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే కాకుండా విలువైన అటవీ సంపదను కొల్లగొడుతున్న ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులపై దాడులు ఆపకపోతే తదుపరి కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

# బండారు వెంకన్నకు నివాళులు అర్పించిన చల్లా కృష్ణ

**ఎర్ర నాగరాజు రెడ్డి టీం వైయస్సార్ సోషల్ మీడియా ఖమ్మం**

**పొలిటికల్ పవర్ ఎన్ వి ఆర్ టి వి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో ఎర్ర నాగరాజు రెడ్డి)**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధి ఖమ్మం అర్బన్ మండలం 59 డివిజన్ దానవాయిగూడెం ప్రాంతానికి చెందిన నిరుపేద బండారు వెంకన్న ఆకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడి ఇటీవల మరణించగా వారి దశదిన ఖర్మకు హాజరై నివాళు లు అర్పించిన స్థానిక ప్రజా నాయకుడు. చల్లా కృష్ణ మరియు స్థానిక చల్లా కృష్ణ టీం బండారు వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించి ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ తోపాటు లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు. రమేష్ నాయక్ స్థానిక డివిజన్ నాయకులు. పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా పార్టీ నాయకులు అందరూ ఐఖ్యమత్యం గా ఉండాలి అని ఎవరికి ఏ ఆపద సమస్య వచ్చినా అందరూ అండగా ఉండాలని. సంపాదించిన ఆస్తి అంతస్థుల కంటే చేసిన సహాయం సమాజం లో గుర్తుంటుంది అని సూచించారు.




# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లోని వారి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నూతన తహసీల్దార్ ను సన్మానం చేసిన సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,13:**
పెంచికల్ పేట్ మండలం కేంద్రంలో నూతనంగా తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలత ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్.తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రోజున తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు.
ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. సమాజ సేవకులు ఈ సమాజంలో ఎంతో అవసరమని, మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాడానికి తన వంతు కృషి చేస్తానని తెలపారు..



# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత కోరుట్ల మున్సిపల్ కమిషనర్

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
కోరుట్ల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలందరు పూర్తి సహాయ సహకారాలు అందించాలని, అప్పుడే పరిశుభ్రంగా చెత్త రహిత నగరంగా ఉంటుందని కమిషనర్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ రోజు తడి, పొడి చెత్త పై పలు వార్డ్ లో ప్రత్యేక డ్రైవ్ చేసి, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు చెత్తను తొలగించి, డ్రైనేజీ లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించటం తో పాటు ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలగించి, నీటి మట్టాల్లో క్లోరినేషన్ పరీక్షలు చేయించినట్లు చెప్పారు. అంతే కాకుండా 3వ వార్డ్ డ్రైనేజీ లను శుభ్రం చేయించమన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, తడి, పొడి చేతను వేరు చేసి, చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లో మాత్రమే వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ తాజా మాజీ సర్పంచ్

**(పొలిటికల్ పవర్ అండ్ పీఎన్ 9 టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో )**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల్ గ్రామము హుస్సేన్ నగర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం అడ్మిషన్ తో పాటు పుస్తకాలు పంపిణీ చేశారు ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి. ఉపాధ్యాయులు. హుస్సేన్ నగర్ తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్. విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.



# చింతగూడ(కే) పంచాయతీ సెక్రటరీ పై ఎంపీడీఓ కి పిర్యాదు చేసిన గ్రామస్తులు

- మద్దతూ తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,13:**
కాగజ్ నగర్ పట్టణంలోని చింతగూడ (కే) లో ప్రభుత్వం ప్రతిష్టాత్మక చెప్పట్టిన ఇందిరమ్మ ఇల్లు విషయంలో ప్రభుత్వ నిబంధన కి విరుదం గా పని చేస్తూ కొంత మంది కి లబ్ది చేకూర్చేలా పని చేస్తున్నారు.అని ఆరోపించారు.ప్రజలు కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ సభ్యుల కి తెలియకుండా కూడా లిస్ట్ లో కొంతమంది పేర్లు చేర్చినారు.కమిటీ సభ్యుల సంతకం లు సగం పేర్లు రాశాక కమిటీ సభ్యుల సంతకం లు తీసుకొని మిగతా పేర్లు రాశారు అని ఆరోపినా ఉంది.అప్పుడు కూడా కొంతమంది పిర్యాదు చేశారు.ఈ మధ్య కాలం లో 43 ఇళ్లకి బదులు గా 25 ఇల్లు కి మంజూరు పత్రం ఇచ్చారు.మిగతా ఏమ్మెల్యే కోటలో వస్తాయ్ మీ పేర్లు ఎవరు తీసినరో తెలీదు అంటున్నారు.అని గ్రామస్తులు ఆరోపించారు నిజమైన అర్హులు అనగా ఒంటరీ మహిళ, వితంతుల కి పూరి గుడిసెలో నివసించే వారికీ కాకుండా కొంతమంది నాయకులకి వారి అనుచరులకి ఇల్లు మంజూరు చేసిన ప్రత్రాలు ఇచ్చి నిజమైన అర్హులైన వారికీ ఇవ్వక పోవడం తో పలు అనుమానం వస్తుంది. అంటూ ఎంపీడీఓ కి పిర్యాదు చేసి పూర్తిగా విచారణ చేసి మాకు న్యాయం చెయ్యాలి అని కురుతున్న ప్రజలు

# పాఠశాల పునః ప్రారంభం

పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
కోరుట్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసుఫ్ నగర్ లో పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు పాఠశాల ప్రారంభం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది, పీటీమ్ (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకు ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు ఇవ్వడం జరిగిందని వాటిని వినియోగించుకొని చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, ఐకేపీ ఏపీఎం శంకర్, పంచాయతీ సెక్రటరీ పృథ్వి, ఐకెపి వివోలు , వివో ఏ లు పాఠశాల ఉపాధ్యాయులు చాంద్ ఖాన్, జనార్ధన్, వెంకటరత్నం, భాస్కర్, రాజగోపాల్, నగేష్ రజని లు పాల్గొన్నారు :: ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.



# మూడు నెలల రేషన్? పంపిణీ తో తప్పని తిప్పలు

- వర్షాకాలం దృష్ట్యా ఒకేసారి 3 నెలల బియ్యం ఇస్తున్న సర్కార్,
- 3 నెలలకు ఒకేసారి వేలిముద్రలు వస్తుండటంతో జాప్యం,
- రేషన్ షాపుల వద్ద లబ్ధిదారుల ఇబ్బందులు,

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వానాకాలం వ్యవసాయ పనుల్లో తీరిక లేకుండా ఉండే పేదలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం మంచి ఆలోచనతో 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇస్తోంది. అయితే కొత్త సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్యలతో లబ్ధిదారులకు ఇక్కట్లు తప్పట్లేదు. ఒక్కో లబ్ధిదారు ఆరుసార్లు వేలిముద్రలు వేయాల్సి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వనపర్తి
జిల్లాలో, మండలలో ఉన్న రేషన్ దుకాణాల ఎదుట గంటలు, రోజులుగా నిరీక్షించాల్సి వస్తోందని లబ్ధిదారులువాపోతున్నారు.
చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ సాగుతోంది. నలుగురు సభ్యులున్న కుటుంబానికి నెలకు 24 కిలోల చొప్పున మూడు నెలలకు 72 కిలోల బియ్యం అందిస్తున్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు వేలిముద్రలు ఎక్కువసార్లు వేయాల్సి రావడంతో పాటు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. వేలిముద్రలు త్వరగా తీసుకోకపోవడం సిగ్నల్ సమస్యలు తలెత్తుతుండటంతో బియ్యం పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, రేషన్ దుకాణాల ఎదుట గంటలకొద్ది ఎదురుచూడలేక తమవంతుగా వరుసల్లో సంచులు పెడుతున్నారు.
సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో పేదలు అధిక సంఖ్యలో బియ్యం తీసుకునేందుకు చౌకధరల దుకాణాలకి తరలివస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్లలో నిల్చుంటున్నారు. ఎండకు తాళలేక ఖాళీ బియ్యం సంచులను వరుసలో పెట్టి వెళ్తున్నారు. కొన్నిచోట్ల రేషన్ కార్డులను వరుస క్రమంలో డీలర్లు తమ వద్ద పెట్టుకొని లబ్ధిదారుడి వంతు వచ్చేముందు ఫోన్ చేసి పిలుస్తున్నారు. మరికొన్ని చోట్ల రెండు



గంటలకు పదిమంది చొప్పున కేటాయించి డీలర్లు పిలుస్తున్నారు.రేషన్ దుకాణాల వద్ద నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. 3 నెలల కోటాను ఒకేసారి ఇస్తుండడంతో వారం, పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్‌షాపులు కొన్నిచోట్ల స్టాక్ లేకపోవడంతో ఖాళీగా ఉండగా, మరికొన్ని చోట్ల డీలర్లు మూసి ఉంచారు.జిల్లాల పరిధిలో నగర శివారు ప్రాంతాల్లోనూ పలు మండలలాల్లో
పలు చోట్ల రేషన్ షాపుల్లో స్టాక్ లేకపోవడంతో మూసి ఉంచారని స్థానికులు వాపోతున్నారు. పోర్టబిలిటీ ఉండడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న రేషన్ షాపులకు వెళ్లినా అక్కడ సైతం స్టాక్ లేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. స్టాక్ ఉన్నప్పుడు రద్దీగా ఉందని తిరిగొచ్చి, రెండు రోజుల తర్వాత వెళ్తే స్టాక్ లేదని చెబుతున్నారని వాపోతున్నారు.
ప్రభుత్వం గత ఏప్రిల్ నెల నుంచే సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులందరూ షాపులకు క్యూ కట్టారు. దీనికి తోడు జూన్ నెలలోనే



ఒకేసారి 3 నెలల బియ్యం ఇస్తుండడంతో సరుకులు తీసుకునేందుకు ఆసక్తిచూపుతున్నారు. వందల సంఖ్యలో ఉన్న రేషన్ షాపులకు సరిపడా స్టాక్ చేరవేయాలంటే 2-3 రోజుల సమయం పడుతుందని, అప్పటి వరకు కొన్ని షాపుల్లో నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి నెలా రేషన్ బియ్యం పంపిణీ 15వ తేదీ వరకు ఉండగా, జూన్ నెలలో మాత్రం 30వ తేదీ వరకు ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది. గోదాంల నుంచి రేషన్ షాపులకు బియ్యాన్ని చేరవేయాలంటే కొంత సమయం పడుతుందని పేర్కొంది. రేషన్ డీలర్లు, ఆయా సర్కిల్ ఏఎస్‌ఓలు ఇచ్చే సమాచారం మేరకు వెంటనే స్టాక్‌ను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

1, సన్నబియ్యం ఎఫెక్ట్ రేషన్ షాపుల్లో నో స్టాక్,

జి. యుగంధర్ యాదవ్ కొత్తకోట మున్సిపాలిటీ వనపర్తి జిల్లా.







రేషన్ దుకాణాల వద్ద నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. 3 నెలల కోటాను ఒకేసారి ఇస్తుండడంతో వారం, పది రోజులుగా రద్దీగా, క్యూ లైన్లతో ఉన్న రేషన్‌షాపులు కొన్నిచోట్ల స్టాక్ లేకపోవడంతో ఖాళీగా ఉండగా, మరికొన్ని చోట్ల డీలర్లు మూసి ఉంచారు.జిల్లాల పరిధిలో నగర శివారు ప్రాంతాల్లోనూ పలు మండలాల్లో
పలు చోట్ల రేషన్ షాపుల్లో స్టాక్ లేకపోవడంతో మూసి ఉంచారని స్థానికులు వాపోతున్నారు. పోర్టబిలిటీ ఉండడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న రేషన్ షాపులకు వెళ్లినా అక్కడ సైతం స్టాక్ లేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. స్టాక్ ఉన్నప్పుడు రద్దీగా ఉందని తిరిగొచ్చి, రెండు రోజుల తర్వాత వెళ్తే స్టాక్ లేదని చెబుతున్నారని వాపోతున్నారు.
2, సన్న బియ్యానికి పెరిగిన డిమాండ్,
డి. ఈశ్వర్ గ్రామం ముమ్మలపల్లి కొత్తకోట మండలం వనపర్తి జిల్లా.

ప్రభుత్వం గత ఏప్రిల్ నెల నుంచే సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులందరూ షాపులకు క్యూ కట్టారు. దీనికి తోడు జూన్ నెలలోనే ఒకేసారి 3 నెలల బియ్యం ఇస్తుండడంతో సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. వందల సంఖ్యలో ఉన్న రేషన్ షాపులకు సరిపడా స్టాక్ చేరవేయాలంటే 2-3 రోజుల సమయం పడుతుందని, అప్పటి వరకు కొన్ని షాపుల్లో నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి నెలా రేషన్ బియ్యం పంపిణీ 15వ తేదీ వరకు ఉండగా, జూన్ నెలలో మాత్రం 30వ తేదీ వరకు ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది. గోదాంల నుంచి రేషన్ షాపులకు బియ్యాన్ని చేరవేయాలంటే కొంత సమయం పడుతుందని పేర్కొంది. రేషన్ డీలర్లు, ఆయా సర్కిల్ ఏఎస్‌ఓలు ఇచ్చే సమాచారం మేరకు వెంటనే స్టాక్‌ను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

3, వేలిముద్రలు తీసేసి మాన్యువల్‌గా ఇచ్చే ఏర్పాటు ఉంటే ప్రజలకు వేచిచూసే కష్టాలు తప్పుతాయి,

ఎం. విశ్వనాథం నిర్విన్ గ్రామం మాజీ సర్పంచ్ కొత్తకోట మండలం వనపర్తి జిల్లా.

వేలిముద్రలు తీసేసి మాన్యువల్‌గా ఇచ్చే ఏర్పాటు ఉంటే ప్రజలకు వేచిచూసే కష్టాలు తప్పుతాయని రేషన్ డీలర్లు చెబుతున్నారు. చౌక ధరల దుకాణం ఉండటంతో లబ్ధిదారులు లైన్లు కట్టాల్సి వస్తోంది. తమ పరిస్థితి మరింత దారుణంగా ఉందని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బియ్యం పంపిణీలో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రత్యామ్నాయం ఆలోచించి ప్రజలకు ఇబ్బందులు దూరం చేయాలని విజ్ఞప్తి

# సంక్షోభంలో జర్నలిస్టుల సంక్షేమం

- పూటకొక పుట్టుకొస్తున్న జర్నలిస్టు సంఘాలు
- ఉద్ధరించింది శూన్యం
- ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెక్కభజన
- రాయితీ పథకాలకు రామ్ రామ్

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రత్యేక స్టోరీలు ప్రత్యేక కథనాలు రాయవలసిన జర్నలిస్టులు ఈ మధ్యకాలంలో వివిధ జర్నలిస్టు సంఘాల పేరుతో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెక్కభజన చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కాపీ పేస్ట్ చేసుకోవడం వాట్సాప్ గ్రూప్ లో పంపించిన వార్తలను ఉపయోగించుకొని పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు కూడా వస్తున్నాయి. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక జర్నలిస్టు సంఘాలు ఉద్భవిస్తున్నాయి. ఏ సంఘం చూసినా ఏమీ లేదు శూన్యం స్వార్థ ప్రయోజనాల కోసం వివిధ కుల సంఘాల మాదిరిగా ప్రజా సంఘాల కంటే అధ్వానంగా జర్నలిస్టు సంఘాలు తెలంగాణలో రాజ్యమేలుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రజా సంఘాల నాయకులు ప్రజల కోసం పోరాటం చేస్తున్నారు. అదే మాదిరిగా జర్నలిస్టుల సంఘాలు కూడా జర్నలిస్టుల సమస్యల పైన ఎన్ని పోరాటాలు చేసినా ఫలితం శూన్యం ఇప్పటివరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 17 నెలల సమయం గడిచిన కూడా జర్నలిస్టుల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించలేకపోయింది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యంతో పాటు రైళ్లలో కూడా రాయితీ పథకం ఉన్నప్పటికీ ఆ పథకాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అంతేకాక జర్నలిస్టులకు న్యాయంగా ఇవ్వవలసిన ఇండ్ల స్థలాలు. గృహ నిర్మాణ పథకం కింద మంజూరు ఇప్పటికి గత్యంతరం లేదని విమర్శలు వస్తున్నాయి. వచ్చే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి జిల్లాలో కొంతమంది అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులు జర్నలిస్టులను మచ్చిక చేసుకోవడానికి జర్నలిస్టుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి చెవిలో పూలు పెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరగలేకపోయినప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా జర్నలిస్టుల సమస్యలు నేటికీ ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయిందని విమర్శలు వస్తున్నాయి. కొంతమంది ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా విద్యా అర్హతలు జర్నలిస్టుగా అవగాహన లేకపోయినా కూడా జర్నలిస్టుగా అవతారం ఎత్తి ఉచిత పథకాల కోసం జర్నలిజం వృత్తిని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శలు కూడా వస్తున్నాయి. జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా ప్రైవేట్ పాఠశాలలో విద్యను అందిస్తున్నామని ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తున్నామని ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణాలు చేస్తామని జర్నలిస్టు సంఘాలు తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అందుకే ఈ మధ్యకాలంలో సాక్షర భారత్. వయోజన విద్య లో కూడా విద్యను అభ్యసించిన వాళ్లు కూడా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి విలేఖరికి రాత పరీక్ష నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా కొంతమంది పనిచేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కాలం మారిన ప్రభుత్వాలు మారిన. జర్నలిస్టులో మార్పు రావడంలేదని ప్రజలు అంటున్నారు. వెంటనే జర్నలిస్టుల కోసం ఊక దుంపుడు ఉపన్యాసాలు చేస్తున్న జర్నలిస సంఘాల











నాయకులను తరిమికొట్టాలని ప్రజలకు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాక అవగాహన లేని జర్నలిస్టులను గుర్తించి బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. వీటితోపాటు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులను సోషల్ మీడియాను పావులాక వాడుకుంటే సహించేది లేదని పలువురు సీనియర్ జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు. మీ తతంగం మొత్తం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వనపర్తి. నాగర్ కర్నూల్. గద్వాల. నారాయణపేట. మహబూబ్నగర్ జిల్లాల్లో కొనసాగుతుందని విమర్శలు వస్తున్నాయి. అక్రమ ఆస్తులు అక్రమ సంపాదనలు వెంటనే బయటపెట్టాలని ప్రభుత్వం దీనిపై విచారణ జరపాలని జర్నలిస్టుల అక్రమ ఆస్తులు పైన న్యాయ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని జర్నలిస్ట్ సంఘాల్లో కొంతమంది అవగాహన లేని వాళ్ళు వెంటనే రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## అచీవర్స్ పాఠశాలలో కోలాహలంగా పునః ప్రారంభ కార్యక్రమం





స్థానిక కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో వేసవి సెలవుల అనంతరం ఈరోజు పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా స్వాగత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మరియు డైరెక్టర్ వెంకటేశ్వర్లు సంయుక్తంగా జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు . విద్యార్థిని విద్యార్థులు తమ నృత్యాలు,పాటలు మరియు ఉపన్యాసాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సంవత్సరం యొక్క విజయాలను తెలియజేసి , ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు .






అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో తమ లక్ష్యాలను చేరుకోగలరని వివరించారు .ఆ తర్వాత ఉపాధ్యాయ బృందము యొక్క పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయుల ఇష్టా గోష్టిలో ఉపాధ్యాయ బృందము తమ జ్ఞాపకాలను నెమరు వేసుకొని వచ్చే విద్యా సంవత్సరంలో ఇంకా సమిష్టి కృషితో పనిచేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి ,పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆయకట్టు చివరి వరకు లైనింగ్ కాంక్రీట్ తో కాల్వను నిర్మించాలి

- 13 ఏళ్లుగా ఏనుకుంట రిజర్వాయర్ ఆయకట్టు సాగునీటి కాలువ సమస్య పరిష్కారం చెయ్యాలి,
- కాలువ లో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు,ముండ్లపొదలు,జమ్మూ,సిల్టు, కంపచెట్లు, చెత్త చెదారం తొలగించాలి,
- చివరిదాకా సాగునీరు అందక పంటలు ఎండుతూ రైతన్నకు నష్టం,
- ఆర్టిఐ ఆక్టివిస్ట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**
13 ఏళ్లుగా ఏనుకుంట రిజర్వాయర్ ఆయకట్టు సాగునీటి కోసం ఎదురుచూస్తూ రైతన్న పొలాలు వందల ఎకరాలు బీడు భూములుగా ఉన్నాయని,సాగు సమీపిస్తున్న వేళాయె ప్రస్తుత వర్షాకాలం సీజానికి సాగునీరు అందించాలని ఆర్టిఐ ఆక్టివిస్ట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ సూపరింటేండింగ్ ఇంజనిర్,ఇరిగేషన్ పెబ్బేరు వారికీ వినతి పత్రం అందజేశారు.కాలువలో నీళ్లు పారక పంటలు ఎండిపోతున్నాయి.వనపర్తి జిల్లా మదనాపురం మండలం, కొత్తకోట మండలం పరిధిలో తీర్మాలయాపల్లి గ్రామం వడ్డేవాట శివారులో భారీ నీటి పారుదల,ఆయకట్టు అభివృద్ధి శాఖ రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం లిఫ్ట్ -2 ఆమదబాకుల ఏనుకుంట రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు పనులు గతంలో తేది 22/08/2005 సంవత్సరంలో ప్రారంభోత్సవం చేశారు.అప్పటినుండి ఇప్పటి వరకు కాలువ లో నీళ్లు పారకా ఆయకట్టు రిజర్వాయర్ పెబ్బేరు కల్వకు తూము ఉండడంతో నీళ్లు సరిగా రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వడ్డేవాట గ్రామం శివారు కాలువ కు కరకట్ట కు షటర్ తూము లేకపోవడంతో గత 13 సంవత్సరాలుగా నేటి వరకు ఆయకట్టు సాగు కాలువలను పట్టించుకోకపోవడంతో తీర్మాలయాపల్లి గ్రామం,ఆజ్జకొల్లు గ్రామం ఆయకట్టు పరిధిలోని దాదాపుగా వందల ఎకరాల వరకు శిస్తూ సాగు నీళ్లు పారకా రైతులు నష్టపోతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలువల ద్వారా నీళ్లు ముందుకు వెళ్లలేక పిచ్చిమొక్కలు,ముండ్లపొదలు,జమ్మూ,సిల్టు,కంప చెట్లు మరియు చెత్త చెదారం కాలువల విపరీతంగా పెరుకపోవడంతో చివరిదాకా నీళ్ళు పారక రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతూ నానా



అవస్థలు పడుతున్నారు.గతంలో వర్షాలకు కాలువ పూడుకపోయింది.కావున ఆయకట్టు చివరి వరకు లైనింగ్ కాంక్రీట్ తో కాల్వను నిర్మించాలి. ప్రస్తుతం సీజన్ సమీపిస్తున్న వేళ ఆయకట్టు పరిధిలోని సాగునీటి సమస్యలను పరిష్కరించి ఆయకట్టుకు ప్రస్తుత వర్షాకాలం సీజన్ కి సాగునీళ్లు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.



# పాఠశాలల ప్రారంభంలోపే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు దుస్తుల పంపిణీ

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** నూతన విద్యా సంవత్సరంలోపే పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు దుస్తులు అందించనున్నట్లు మండల విద్యాధికారి కృష్ణయ్య అన్నారు.గురువారం కొత్తకోట మండల పరిధిలోని పాలేం గ్రామంలో ప్రధానోపాధ్యాయులు ఆద్వర్యంలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమై న విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తువులు అందించిన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. చరిత్ర లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు పాఠ్య పుస్తకాలు,దుస్తులు పంపిణీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో



ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.
నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తు పై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆధారపడి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఒక్కప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పాఠశాలలు అంటే నిర్లక్ష్యధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమని భావన ప్రజల్లో కలిగే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు



తీసుకుంటున్నట్లు తెలిపారు.
తదనంతరం వనపర్తి జిల్లా జడ్పీ విభాగంలో ప్రథమ స్థానం సాధించినా యం,వైష్ణవి విధ్యార్థినికి సన్మానం చేసినా కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి,మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి,మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి,సాయి దాబా రాజేశ్వర్ రెడ్డి,మండల జనరల్ సెక్రటరీ గుంతరమణ,కిరణ్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి

- మారుతున్న సమాజానికి అనుగుణంగా పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవాలి
- ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా సానుభూతితో ప్రవర్తించాలి,
- విధుల్లో ప్రతిభ కనపర్చిన సిబ్బందికి సన్మానించిన ఎస్పీ, రావుల గిరిధర్ ఐపీఎస్

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** పోలీసులు విధుల్లో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందుతూ. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీసు శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనలో జిల్లాలో అన్ని ప పోలీస్టేషన్లో విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది పాత్ర కీలకమని జిల్లాలో





పోలీసులు పోలీస్టేషన్లలో నిర్వహిస్తున్న విధులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని పోలీసు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్కు వివిధ రకాలైన అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా ఉండాలని వారి సమస్యను సావధానంగా విని పోలీస్ స్టేషన్లో న్యాయం జరుగుతుందని నమ్మకం, భరోసా, భద్రత కల్పించాలని తెలిపారు.మారుతున్న సమాజానికి అనుగుణంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, వివిధ వర్టికల్ విభాగాలలో మంచి ప్రతిభ కనబరచాలని, జిల్లా ఐటి సెల్ సేవలను వినియోగించుకొని, వర్తికల్ విభాగంలో వనపర్తి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. అనంతరం విధుల్లో మంచి ప్రతిమ కనబడుచిన పోల పోలీసుసిబ్బందిని ఎస్పీ శాలువా మెమోటాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, ఆత్మకూరు సిఐ, శివకుమార్, రిజర్వే ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, డిసిఆర్బీ ఎస్సై, రవి ప్రకాష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పీచర్యాగడి ఉన్నత పాఠశాలలో ఘనంగా బడిబాట కార్యక్రమం



**(పొలిటికల్ పవర్) జహీరాబాద్ ,జూన్ 12 :** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పీచర్యాగడి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ అధ్యక్షతన మేఘ బడిబాట, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు. ప్రజా ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచినారు. వీరి అభిప్రాయాల తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలలోనే పునాది పడుతుందన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కేవలం మా ఉపాధ్యాయులకే దక్కిందన్నారు. వారి బంగారు భవిష్యత్తుకు మార్గం పడాలంటే కమిటీ సభ్యుల సహకారం, ప్రజా ప్రతినిధుల అండ మరి ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఉండాలన్నారు.





అప్పుడే విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు నేర్పి నేటి బాలలే రేపటి పౌరులుగా మా ఉపాధ్యాయులు తీర్చిదిద్ది సమాజసేవ మరియు దేశ సేవ కొరకై పంపుతారన్నారు. ఈ సమావేశం తదుపరి పాఠశాల విద్యార్థులకు బడిబాట రోజువారి కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యుల మరియు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు మరియు యూనిఫామ్ లను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్ల సురేష్ తో పాటు పాఠశాల సహా ఉపాధ్యాయులు ఎం. గురు లింగయ్య, షేక్ వలి, ఎల్ సి, పద్మయ్య, శరణప్ప, స్వాతి, హెప్సిబాతో పాటు పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ కె కృష్ణ, మాజీ సర్పంచ్ అమృత వీర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తలంబ్రాలు పంపిణీ చేసిన పూరి సురేష్ శెట్టి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :** వనపర్తి జిల్లా గోపాల్పేట పట్టణంలోని అల్లాడి భాగ్యమ్మ దేవాలయం నందు గురువారం రోజు శ్రీరామ కోటి రామరాజు పంపినటువంటి భద్రాచల శ్రీరామచంద్రుని కళ్యాణం తలంబ్రాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అక్కడ వచ్చిన భక్తులు మాకు తలంబ్రాలు రావడం మీ చేతుల మీదగా ఇవ్వడం మాకెంతో శుభపరిణామని ఈ సందర్భంగా పంపిణీ చేసిన శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణ సౌజన్య సునీత జగదీశ్వరి వీరమని రమేష్ బాబు హరి బాలరాజు అమృత సాగర్ రిపోర్టర్ బలరాం తదితరులు పాల్గొన్నారు.





## : మంత్రి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:** మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో వారి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు ఆరుగురు మృతి

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,13:** ఆదిలాబాద్ జిల్లాలో భారీ పిడుగులు ప్రజల ప్రాణాలను తీశాయి. గురువారం బేల మండలంలో పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు దుర్మరణం చెందగా..తాజాగా గాదిగూడ మండలం పిప్రిలో నలుగురు మరణించారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన సమయంలో పిడుగుపడటంతో సిడాం రాంబాయి, పెందూర్ మనోహర్,పెందూర్ సంజన, భీంబాయి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరిని ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## నేటి నుంచి స్కూళ్లు.. టైమింగ్స్ ఇవే...

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,13:** తెలంగాణలో వేసవి సెలవుల అనంతరం రేపటి నుంచి స్కూళ్లు పున:ప్రారంభం కానున్నాయి.కొన్నిచోట్ల ప్రైవేట్ విద్యాసంస్థలు స్కూళ్లను ఇప్పటికే ఓపెన్ చేశాయి.అయితే ప్రభుత్వం జూన్ 11 వరకు సెలవులు ఇవ్వడంతో ప్రభుత్వ,ఎయిడెడ్ స్కూళ్లు రేపటి నుంచి తెరుచుకోనున్నాయి. అటు ప్రాథమిక స్కూళ్లు ఉ.9 నుంచి సా.4గంటల వరకు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉ.9 నుంచి సా.4.15 గంటల వరకు నడుస్తాయని విద్యాశాఖ తెలిపింది.

# విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత నూతన కార్యక్రమానికి శ్రీకారం

- ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె
- స్వయం సహాయక సంఘాలకు ఒక కోటి పదమూడులక్షలు చెక్కు పంపిణీ

**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 12 :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు
ఈ సందర్భంగా ముందుగా ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలల ఆవరణంలో మొక్కలు నాటారు అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యా ప్రాముఖ్యతను వివరించారు నేటి విద్యార్థులు రేపటి పౌరులని వారు చదువులో మెరుగులు దిద్దుకొని సాంకేతిక పరిజ్ఞానం మానవీయ విలువలతో ముందుకు సాగాలని సూచించారు అనంతరం గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు అదేవిధంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా సేవలు ప్రతిబింబించేలా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఒక నిదర్శనమని పేర్కొన్నారు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే వివరించారు. విద్యారంగ అభివృద్దే సమాజ అభివృద్ధికి నాంది అని పేర్కొన్నారు ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్వయంగా ప్రవేశపెట్టి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలలో అత్యవసర వసతులు



కల్పించడానికి శ్రీకారం చుట్టి ప్రముఖులు విద్యావంతులు ఉద్యోగ వ్యాపార సామాజిక సేవ కార్యకర్తల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు,సిబ్బంది నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్



జూపల్లి,ప్రమోద్ దండా బత్తుల నరేష్, తుమ్మా రాంబాబు, చిన్నంసెట్టి సత్యనారాయణ, సురనేని ఫణి,అల్లాడి రామారావు మిండ్లా హరిబాబు, మోర్ల వెంకన్న,కాంద్రకోట ఉదయ్, బందారు సాయి,మధుర నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు

- వనపర్తి నియోజకవర్గ వర్గంలో 173 కోట్ల రూపాయల విలువగల 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు పట్టాలు జారీ
- సొంత ఇంటి నిర్మాణానికి పట్టాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉంది
- అధైర్యం వద్దు అర్హులైన అందరికీ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది
- బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో దగాపడ్డ నిరుపేదలు
- గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే నా లక్ష్యం
- ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామమే లేదని, మొదటి నుంచి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చింది కేవలం కాంగ్రెస్ సర్కారేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలం, పెబ్బేరు మున్సిపాలిటీలలోని దాదాపు 1600 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సంవత్సరానికి 5 ఇండ్లు కట్టుకుంటూ పోయిన ఇప్పటివరకు నిరుపేదలకు సొంత గూడు ఏర్పడి ఉండేదని, గూడు లేని నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టింపు లేకుండా ప్రవర్తించారని ఆయన విమర్శించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పట్టాల పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు 173 కోట్ల రూపాయల విలువ గల 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి నిర్మాణాలు చేపడతామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా పంపిణీ చేస్తామని, అదేవిధంగా స్టీలు సిమెంట్ సైతం తక్కువ ధరలకే అందించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పథకాలలో ఎవరైనా పైరవీ కారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పైసలు వసూలు చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే లబ్ధిదారులకు సూచించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే ప్రతి ఒక్కరిని మీరు గెలిపించి నాకు సహకరించాలన్నారు. ఇతర పార్టీలను గెలిపిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు ఆధాయ వనరుగా ఆర్ అండ్ బి రోడ్డు

- చింతూరు డివిజన్ లో కూడా 15 మీటర్లు వరకు ఆక్రమణలు తొలగించాల్సిందే :
- ఆదివాసీ జెఏసి అనిల్ కుంజా

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,12:**
చింతూరు:ఆర్ అండ్ బి రోడ్డుపై అక్రమనిర్మాణాల తొలగింపు అల్లూరి జిల్లాలో కొన్ని చోట్ల అధికారులకు ఆధాయ వనరుగా మారిందని,అడుగుకు ఒక రేటు చొప్పున అక్రమ నిర్మాణదారుల దగ్గర నుండి భారీ మొత్తంలో నగదు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని,ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొయ్యూరు మండల డిప్యూటీ తహశీల్దార్ జెడ్పీ గెస్ట్ హౌస్ లో కొయ్యూరు వర్తక సంఘంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతూ,రోడ్డుకు ఇరువైపులా 50,50 అడుగులు అక్రమ నిర్మాణాలను తొలిగించాలి, కానీ సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ లతో పాటు కోర్టులను కూడా మేనేజ్ చేస్తానని,50కి బదులు15 అడుగుల వరకే అక్రమ నిర్మాణాలను తొలిగిస్తానని,అందుకు అడుగుకు ఒక రేట్ ఫిక్స్ చేసినట్లు తెలిసింది,ఒకవైపు కోర్టు ఆదేశాలతో రంపచోడవరం, మారేడుమిల్లి మండలాలలో అక్రమ నిర్మాణాలను తొలిగిస్తుంటే,చింతూరు డివిజన్ లో కూడా పూర్తి స్థాయిలో 15 మీటర్లు ఎందుకు తొలగించరో చెప్పాలని కచ్చితంగా తొలగించాల్సిందే అని అయన డిమాండ్ చేసారు.కొన్ని మండలాలలో పూర్తిగా మరికొన్ని మండలాల్లో నామమాత్రంగా అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారని.కొయ్యూరు మండలంలో మాత్రం అధికారులు



చేతివాటం మొదలైందని చెప్పడానికి అక్కడి ఆర్ అండ్ బి రోడ్డు అక్రమ నిర్మాణదారులతో మండల డిప్యూటీ తహశీల్దార్,ఇతర అధికారులు గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం,రాత్రుల్లు ఇళ్లలో సమావేశం కావడం,ఆ సమావేశాలు జిల్లా కలెక్టర్ ఆదేశాలతోనే జరుగుతున్నట్లు ప్రచారం చేయడం ఎంతవరకు నిజమో,కొయ్యూరు డిప్యూటీ తహశీల్దార్ ఇన్ ఛార్జ్ తహశీల్దార్ హోదాలో ఇలాంటి సమావేశాలు పెట్టడం ఎంతో నామోషీ,దీనిపైనా జిల్లా అధికారులు పూర్తి విచారణ జరిపి భాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# 90 రోజులు పూర్తి చేసుకున్న మన్యం కవి చలివేంద్రం

- సహకరించిన అందరికి ధన్యవాదములు
- మన్యం కవి నూనె రమేష్





**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,12:**
చింతూరు ఐటిడిఎ ఆవరణలోఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించి నిర్విగ్నంగా 90 రోజులు నిర్వహించినట్లు మన్యం కవి నూనె రమేష్ తెలియజేసారు.కవి మాట్లాడుతూ నేను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక అధ్యాపకునిగా చిన్న వేతనంతో పని చేస్తున్నప్పటికి నావంతు సమాజానికి ఎంతో కొంత సేవ చెయ్యాలి, విద్యార్థులలో సామాజిక స్పృహ పెంపొందించాలి అనే ఉద్దేశ్యం తో చలివేంద్రం ఏర్పాటు చేసా అన్నారు. ఈ చలివేంద్రం ఏర్పాటులో నా మిత్రుల సహకారం ప్రోత్సాహం మరువలేనిది.ఈ చలివేంద్రం ద్వారా ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ వంటి విషయాలను ప్రచారం చేసాము, చలివేంద్రంను ప్రారంభించిన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు.నిర్వహణలో సహకరించిన నా స్నేహితురాలు శ్రీపాధి లత,డి. సుబ్బారెడ్డి, సీనియర్ ఈ జర్నలిస్ట్ వార్త జానీ, మన వార్త ఇబ్రహీం, చలివేంద్రం ఏర్పాటు చెయ్యడానికి నన్ను ప్రోత్సహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, సీనియర్ అధ్యాపకులు జి వెంకటరావు, కె. శైలజ, జి. హారతి,వై పద్మ, కె. శకుంతల,యస్.అప్పనమ్మ, జి, సాయికుమార్, బి.శ్రీనివాసరావు, మూర్తి,సినయ్య, నాయుడు తదితరులకు ధన్యవాదములు తెలియజేస్తున్నా అన్నారు.నేను మునుముందు చేయబోయే పర్యావరణ పరిరక్షణ,మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలన, జ్యూట్ బ్యాగుల పంపిణి వంటి సామాజికహిత,పర్యావరణ హిత కార్యక్రమాలను ఆదరించాలని కోరారు.

# సంత కబీర్ దాస్ 2025 జాతీయ పురస్కారం అందుకొన్న భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్





**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,13 :**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కార్ సంత్ కబీర్ దాస్ జాతీయ పురస్కారం 2025 అవార్డును బుధవారం రాత్రి మహారాష్ట్రలో నీ నాగపూర్ పట్టణంలో అందుకొన్నారు. పట్టణంలోని కామ్టీలోని సంత్ కబీర్ దాస్ లైబ్రరీ, బుద్ధ విహర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కబీర్ దాస్ జాతీయ స్థాయి 627వ జయంతి వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని ఈ అవార్డు ప్రదానం చేశారు. వివిధ రంగాలల్లో
అణగారిన సమాజం కోసం నిరంతరం పనిచేస్తూ, వారిని చైతన్య వంతులుగా చేయడానికి చేస్తున్న వారి కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ను అంద చేశారని పెర్గొన్నారు.నేపాల్ దేశ ఆరోగ్య శాఖ మంత్రి, శత్రుఘన్ ప్రసాద్ సింగ్, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు,మాజి న్యాయమూర్తి,సత్య శోధక్ శివ దాస్ నారాయణ మహాజన్,సావిత్రిబాయి పూలే వంశస్థులు అఖిలభారత కవిస మేడం అధ్యక్షులు నివాస్ పాటిల్, తోపాటు అనేకమంది సామాజిక వేత్తల చేతుల మీదుగా కుటుంబ సభ్యులతో కలిసి ఈ అవార్డు అందుకొన్నట్లు భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ తెలిపారు.ఈ అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని , డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ మరియు తతాగత్ బుద్ధుడి సత్య మార్గాన్ని మరింత బాధ్యత ప్రజలలో చేరవేసి చైతన్యం చేయవలసి ఉందనీ ఆయన అన్నారు. ఈ అవార్డు కోసం తనను ఎంపిక చేసిన అఖిల భారతీయ అంబేద్కర్,సాహిత్యం మరియు సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధు బావుల్కర్, క్రాంతికారి సంత్ కబీర్ దాస్ అకాడమి జాతీయ అధ్యక్షులు ఫుల్ ఝులే(నాగపూర్),అదేవిధంగా ఈ ఈ సమాజానికి సేవ చేసే అదృష్టాన్ని కల్పించిన బౌద్ధ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మార్వో కు శుభాకాంక్షలు:వట్టెపు మరియదాస్



**పొలిటికల్ పవర్:** దాచేపల్లి మండలం నూతన తాసిల్దార్ పి శ్రీనివాస యాదవ్ నుపల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ మాజీ మానిటరింగ్ కమిటీ సభ్యుడుఎస్సీ ఎస్టీ హక్కుల కౌన్సిల్ వట్టేపు మరిదాసు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగిందితదుపరి ఎమ్మార్వో తో ఎస్సీ ఎస్టీల సమస్యలు వారి హక్కులు వారికి రావాల్సిన నిధులు ఇంకా ఏమైనా భూ సమస్యలు తమ దృష్టికి రాగానే వెంటనే త్వరగా పరిష్కరించాలనిఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉండాలని వారికి న్యాయపరంగా సమస్యలు నుపరిష్కరించాలని వారితో పలు అంశాలపైచర్చించడం జరిగింది అనంతరం నూతన ఎమ్మార్వో కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ములకలపల్లి మండలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ



**అశ్వారావుపేట పొలిటికల్ న్యూస్ (ఆర్పి కారం వెంకటేష్)12:**
ములకలపల్లి మండలంలోని అన్ని జీపీల పాఠశాల నందు జిపిఎస్ రేగులకుంట పాఠశాల నందు విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు, ఒక జత బట్టలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ, ఉపాధ్యాయుల సమక్షంలో గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రారంభోత్సవం నాడే అన్ని పాఠ్యపుస్తకాలు, ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వానికి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగులకుంట హెచ్ ఎం శంకర్, ఉపాధ్యాయులు సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల స్కూల్లో ప్రారంభం రోజు పుస్తకాలు, నోట్‌బుక్‌లు మరియు దుస్తులు పంపిణి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**







జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యపర్ల లో విద్యార్థులకు ప్రభుత్వ అధేశానుసారం విద్యార్థులకు పాంఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, డ్రెస్సులు పంపిణి చేయడం జరిగింది. మొదటిరోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్‌లు మరియు దుస్తులు పంపిణి చేయడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతున్నారు. విద్యార్థులు ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు రావాలని, విలేజ్ లో ఉన్న ప్రతి విద్యార్థి మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, ప్రభుత్వం అందించే ఉచిత విద్య ద్వారా చదువుకొని ఉన్నత చదువులు చదవాలని జీవితంలో ఎధగాలని కొరారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహినోద్దీన్, వెంకటేశ్వర్లు, బాలమ్మ,ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ, రమేష్ ఆంజనేయులు, శివాని, అనుష, పాల్గొన్నారు.

## కూటమి నాయకుల భారీ ర్యాలీ...



**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,12:**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి,విజయ్ భాస్కర్ ఆదేశాల మేరకు కూటమి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం ఉదయం కూనవరం సెంటర్ నందు కూటమి విజయోత్సవ సభ ఘనంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులతో కేక్ కటింగ్ చేయించడం జరిగింది పెద్ద ఎత్తున కూటమి నాయకులు బైక్ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ బిజెపి నాయకులు గ్రామస్థులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.